


'దశరథుని కుమారుడు శ్రీరామచంద్రుడు, శ్రీరామచంద్ర భార్య సీతాదేవి, పతివ్రతలకు పతివ్రత. భారత దేశం పతివ్రతలకు నిలయం' అయిదో తరగతిలో తెలుగు మాష్టారు చె నట్లుగా ఇప్పుడు కూడా భారతదేశం పతి తలకు నిలయమా? నిజమే అయితే ప వ్రతకు నిర్వచనం ఏమిటి?

పర్వతనేని గంగాధరరావు

# మాంగళ్య మమత

"హా.... మేరీ.... ఇక్కడున్నావా:
కోసం వార్డులన్నీ తిరిగి తిరిగివస్తున్నా శెలవ్ పెట్టావట! కారణం ఏమైఉండనో: అదేం పోజు అశోకవనంలో సీతాదేవి ఆ హౌస్ సర్జనుకూడా.... వార్డులచుట్టు ప్రదక్షణం చేస్తున్నాడు.... అంతా శ్రీ నుడు గాదు గదా! మరి మాకు పా ఎప్పుడో!....

"రాణీ!...."

"ఏమిటి మేరీ!.... అదో కరకం ఉన్నావ్.... ఏమి జరిగింది?.... మీ బా ఏమైనా అన్నాడా?.... వంట్లో బాగాలేదా?.. శెలవు ఎందుకుపెట్టావ్.... మీ వాళ్లకు ఎవరికైనా బాగాలేదా! చెప్పు మేరీ.... చెప్పు నీవు అట్లాఉంటే నాకేమిటోగా ఉంది...."

"చెపుతారాణీ!.... నీతో చెప్పాలను కుంటూనే ఉన్నా.... ఎలా చెప్పాలో తెలి యక.... అలాగే యీ రెండు సంవత్స రాలూ గడచిపోయాయి.

"ఏమిటిమేరీ.... యీ రోజు చాలా గమ్మత్తుగా మాట్లాడుతున్నావ్...."

"నా విషయమేరాణీ.... నన్ను గురించే మీరంతా మీ కుటుంబాలను గురించి చెబుతూఉంటే మూగదానిలా విన్నాను. నా కుటుంబ విషయాలు నీకు చెప్పాలను కుంటూనే స్వార్థంవల్లనే అనూ, బలహీనత వల్లగానీ చెప్పలేకపోయాను. కాని నీవు నా సంగతంతా విన్న తరువాత.... అస హ్యించుకోననీ.... నాకు దూరమవ్వననీ మాట యివ్వాలి, రాణీ నిన్ను కూడ దూరం చేసుకుని.... నేను.... నేను...."

"ఏమిటిమేరీ.... ఏమైనా పిచ్చా.... నీవు నన్ను అంతవరకే అర్థం చేసుకున్నావన్న మాట.... అలా అయితే నీవు నాకు చెప్పనూ వద్దు.... నేను వినను వినను.... అలా బీచికిపోయి వద్దాం పద. నాకు కూడ

ఏమిటో బోరుగా ఉంది...."

"రాణీ....నా పేరు మేరీగాదు సునీత నేనూ హిందువునే....నా ప తనం....మూడు పువ్వులూ ఆరు కాయ గానే గడచింది. నేనుగాదు గదా... నా ఎరిగున్నవాళ్ళు ఎప్పుడూ కూడ....నా తం ఇలా అవుతుందని ఊహించిఉండ అనుకోకుండా.... ఒక సంఘటన గింది....అదే నా జీవితంలో మలుపు కారణం అయ్యింది....ఆనాటి నుండే జీవితంలో వెలితి ఏర్పడింది. ఒకనా అప్పుడు నేను ఐదో ఆరో....క్లా చదువుతున్నా మా తెలుగు మాష్టారు.

"దశరథుని కుమారుడు శ్రీరా చంద్రుడు

శ్రీరామచంద్రుని భార్య సీతాదేవి
సీతాదేవి పతివ్రతలలోకి పతివ్రత
భారతదేశం పతివ్రతలకు నిలయం"

అంటూ, సీతాదేవిని గురించి ఎంతో గొప్పగా చెప్పాడు. నాకు తెలిసిన స్త్రీలంత సీతాదేవిలా గొప్పవాళ్ళనుకున్నాను, కాని నిజానికి పతివ్రత అంటే నాకు సరిగ తెలియలేదు. మెట్రిక్ చదువుతున్న ఒక అమ్మాయిని అడిగాను. ఆమె పతివ్రత అంటే ఎలా ఉండాలో, చెబుతూ, వాళ అమ్మ పతివ్రత అని, ఉదాహరణగా కూడ చెప్పింది.

"మరి మా అమ్మో...." అన్నాను.


"నాకు తెలియదు....మీ అమ్మనే అడుగు...." అన్నది.

ఆ రోజున స్కూలునుండి నేను ఇంటికి వెళ్లేటప్పటికి..నా అప్పటి..అమ్మా నాన్నా, కూర్చొని ఉన్నారు. వెళ్ళీ వెళ్ళ టంతోనే, ఆమె ప్రక్కన కూర్చొని" అమ్మా....అమ్మా నీవు పతివ్రతవేనా?.... సీతాదేవి లాంటి దానవేనా?....సుధా వాళ్ళ అమ్మ పతివ్రత అంట" అంటూ, మా అమ్మ కూడ పతివ్రతేననీ, సీతాదేవికన్నా గొప్పదేననీ, వినాలనీ, ఆవేశంగా, ఆతు రతతో అడిగాను.

నా ప్రశ్నకు....నా నుండి ఊహించని ఆ ప్రశ్నకు....నిశ్చేష్టురాలై ఉండాలి.... అనేక రకంగా చూడటం తప్ప ఏమీ సమాధానం చెప్పలేదు. నేను మళ్ళీ, మళ్ళీ నీవు పతివ్రతవేనా....అమ్మా...." అని అడిగాను. ఆమె ఏమీ జవాబు ఇవ్వలేదు. మా "నాన్న" మాత్రం కసరి కొట్టాడు. నోరు తెరచి, నన్ను పల్లెత్తుమాట అనని అతడు, నన్నుకొట్టే పర్యంతమయ్యాడు.

ఆనాటినుండీ....నేను నా జీవితాన్ని గురించి ఆలోచించటం మొదలు పెట్టాను. అప్పటినుంచీ వాళ్లూ వీళ్లూ మమ్మలను గురించి ఏమేమి అనుకుంటూ ఉంటున్నారోనని వినటానికి ప్రయత్నిస్తూ ఉండేదాన్ని. అమ్మ సాయంకాలం బయిటకు వెళ్ళేది....రాత్రి పొద్దుపోయిన తరువాత




ఇంటికి వచ్చేది. మా ఆర్థిక పరిస్థితి నానా టికీ దిగజారి పోతూంది....కాలానికి మా కుటుంబ పరిస్థితి ఏమీ పట్టినట్టు లేదు.

మెట్రిక్ పరీక్షలు అయ్యాయి. ఒక రోజున, నేను నా ఫ్రెండు ఇంటికెళ్ళి వచ్చే టప్పటికి, ఒకాయన చుట్ట కాల్చుకుంటూ, అమ్మ ప్రక్కన హాలులో కూర్చొని ఉన్నాడు. మా నాన్న లోపల ఉన్నాడు. మా అమ్మా, అతడు నవ్వుకుంటూ ఏదో మాట్లాడుకుంటున్నారు. నన్ను పిలిచి "మామయ్య...." అని పరిచయంచేసింది. అతడు నన్ను తన ప్రక్కన కూర్చోమని నవ్వుతూ ఆహ్వానించాడు. నాకు అసహ్యం వేసింది. "థ్యాంక్సు...." చెప్పి, నాకు పనుందని అక్కడనుండి వెళ్ళిపోయాను. జీవితంపై రోత పుట్టింది. అతడు రోజూ రాత్రిళ్లూ వచ్చేవాడు. ప్రొద్దున్నే వెళ్లేవాడు.

నా మెట్రిక్ రిజల్టు వచ్చాయి. ఫస్టు క్లాసులో పాసయ్యాను. నా చదువును గురించి ఆలోచన వచ్చింది. 'మామయ్య' నేను చదువుకున్నంతవరకూ చదువు చెప్పిస్తానన్నాడు. నా ఖర్చులన్నీ తనే భరించుతానన్నాడు. నాకు ఆ మాటలు వింటూంటే పిచ్చి ఎత్తినట్టయ్యింది. "అమ్మా....నేను ఇక చదవదలుచుకో లేదు....ఏదోక ఉద్యోగంలో చేరుతాను. నీవూ 'యిది' మానివెయ్యి అమ్మా. వచ్చే జీతంతో అందరిలా మనమూ హాయిగా బ్రతకవచ్చు...అసహ్యంగా నలుగురూ..." అంటూ ఆవేశంతో నోటికి వచ్చినట్టు మాట్లాడాను.

"మామయ్య"కు చాలా కోపం వచ్చింది. నన్ను తిట్టాడు. చాలా అస హ్యంగా మాట్లాడాడు. తల్లీదండ్రీ మాట వినని ఆడపిల్లలు బజార్ల పాలవుతారని... హిత బోధ చేసాడు. అమ్మా, నాన్నా నోరు ఎత్తలేదు.

వాళ్ళా?....నాకు అమ్మా....నాన్నాలు నన్ను కన్నవారయితే, పరాయి మొగ వాడు....నన్ను నోటికి వచ్చినట్టు మాట్లా డుతూ ఉంటే....అలా ఊరుకుంటారా? ఆర్థిక పరిస్థితివల్ల వాళ్ళు అలా అయ్యారా? దేశంలో ఎంతమంది కూలీ, నాలీ చేసు కుని, హాయిగా కలోగంజో తింటూ. గౌరవంగా బ్రతకటంలేదు?....ఎందుకీ పాడుబ్రతుకు?...."వీళ్ళు ఎవరు? వీళ్ళకూ నాకూ సంబంధం ఏమిటి?...."నీవు మీ అమ్మలా ఉంటావ్...." అనేవారు... అయితే అతడు నా తండ్రిగాదా? నాలాంటి అభాగ్యులు....యీ ప్రపంచంలో ఎంత మంది ఉన్నారో?...." అలాంటి ఆలో చనలతో నాకు మతిపోతూ ఉండేది. ఆ నరక కూపాన్నుంచి బయటపడాలని తహ, తహలాడిపోతూ ఉండేదాన్ని.

ఒకనాడు....సాయంకాలం వాళ్ళు ముగ్గురూ బయటకు వెళ్ళారు. అదేమంచి సమయం అని ఇల్లు వదిలిపెట్టాను. మద్రా సుకు వెళ్ళి....స్త్రీ శరణాలయంలో చేరాను అక్కడే నర్సు ట్రయినింగు పొందాను... అమ్మా....నాన్నా....ఎవరో తెలియని.... అనాధను దిక్కులేని నన్ను అసహ్యించు కుంటావా రాణీ...."

"ఏడవకు సునీ....గతం....గతం.... ఎంత చెట్టుకు అంతగాలి అన్నట్టు ప్రతి వారికీ ఏదో ఒక బాధ ఉంటూనే ఉంటుంది. అలాగాకపోతే....యీ జీవితానికి అర్థమే లేదేమో!...."

* * *

"ఓ....మై....గాడ్....మీరు ఇద్దరూ ఇక్కడే ఉన్నారా?.... అబ్బ బ్రతికి పోయాను. ఏదైనా పిక్చరుకు వెళ్ళారేమో యీ సాయంకాలం అంతా బోరు అను కుంటున్నా....ఏమిటి మేరీ? అలా ఉన్నావ్ వంట్లో బాగాలేదా?...."

"ఏం?....నీవింత లేటుగా వచ్చావ్."

"టెరిబుల్ డే రాణీ మేరీ నీకుగుర్తుందా? బెడ్ నెంబర్ టెన్....నిన్నొక ఆవిడ ఎడ్మిట్ అయ్యింది....ఆవిడను గురించి బాస్ స్టూడెంట్సుకు చెప్పారు కూడాను. గుర్తులేదూ?...."

"అవును....కమలా అవును ఏమ య్యింది? ఆమెకు ఎలా ఉంది? సీరియస్‌గా ఉందా? చెప్పు కమలా....!"

"చనిపోయింది.... పాపం.... ఎవరూ లేరంట...."

"అమ్మా...."